## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:185 | గురువారం జనవరి 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

## మొత్తం 35 అంశాలపై చర్చ

- పిపిపి మోడల్‌లో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ
- టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణ గ్యారెంటీ
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం
- డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్లు
- అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్



ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్దతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. పేజి 2లో



# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

- విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి



మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేజి 2లో

## అనర్హత పిటిషన్‌ను కొట్టివేయాలి: స్పీకర్‌కు దానం నాగేందర్ వినతి



2లో

## అమెజాన్‌లో 16వేల మంది ఉద్యోగులు తొలగింపు



2లో

# కల్తీ నెయ్యిపై జగన్ బుకాయింపు

- నిజనిర్ధారణ జరిగాక కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనలు
- సహచర మంత్రులతో సంభాషణలో లోకేశ్ ఆగ్రహం



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాపాపం చేసి కూడా బుకాయించు కోవటం జగన్ కే చెల్లిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేబినేట్‌కు ముందు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో లోకేశ్ అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని ప్రస్తావించారు. పవిత్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్దారణ అయ్యాక కూడా నివేదికను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్‌పై ఫైర్ అయ్యారు. పేజి 2లో

## రాష్ట్రంలో మరో కుంభకోణాన్ని బయటపెడుతున్నా..: హరీశ్‌రావు



హైదరాబాద్: రాష్ట్రంలో మరో అవినీతి కుంభకోణాన్ని బయటపెడుతున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తెలిపారు. ఎక్సైజ్ శాఖలో కొత్తగా మైక్రో బేవరేజెస్‌కు అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. “110 దరఖాస్తుల్లో 25కు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. కొత్త అనుమతుల్లో ముఖ్య నేత కోటా 21, మంత్రి కోటా 4” అని హరీశ్ రావు ఆరోపించారు.

# మేడారం జాతరలో జనసందడి

- గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. పేజి 2లో

# పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

- పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన డిప్యూటి సిఎం పవన్

ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక - 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.





## ZPHS చింతపల్లిలో సీఎం కప్ మండల స్థాయి టోర్నమెంట్




చింతపల్లి జనవరి 28 జనసముద్రంన్యూస్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2025--26లో భాగంగా చింతపల్లి మండల స్థాయి క్రీడా టోర్నమెంట్‌ను ఈ నెల 30న జడ్పిహెచ్ఎస్ చింతపల్లి ప్రభుత్వ పాఠశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీవో సుజాత తెలిపారు.మండలంలోని అన్ని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు తమ తమ క్లస్టర్ల నుంచి ఎంపికైన క్రీడాకారులకు సమాచారం అందించి, ఉదయం తొమ్మిది గంటలలోపు మైదానానికి చేరుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని పిడి మరియు పిఈటీలు సమయానికి హాజరై క్రీడలను సజావుగా నిర్వహించి, విజేతలను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపే విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్ఈవో అంజయ్య మాట్లాడుతూ మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లను కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారం.. రాష్ట్రానికి భాజపా జాతీయ నేతలు: రామచందర్‌రావు



హైదరాబాద్: మరికొన్ని రోజుల్లో తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం కోసం భాజపా జాతీయ నేతలు రానున్నట్లు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. పది రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నట్లు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చెప్పారు. ఉత్తర తెలంగాణలో ఒక సభ, దక్షిణ తెలంగాణలో మరో సభ నిర్వహిస్తామని.. వీటికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నట్లు వెల్లడించారు. అంతకుముందు భాజపా రాష్ట్ర కార్యాలయంలో పలువురు న్యాయవాదులు రామచందర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భాజపా చీఫ్ మాట్లాడుతూ.. బ్రిటీష్ చట్టాలే ఇప్పటి వరకు అయ్యాయని, మోదీ వాటికి చరమగీతం పాడేలా న్యాయ వ్యవస్థలో మార్పులు తెచ్చారని చెప్పారు. బంగారు తెలంగాణ కావాలంటే మేధావి వర్గం అంతా భాజపాలో చేరాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత పాలన అందాలంటే రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం రావాల్సిందేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి 3 నుంచి సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారం



హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి (=వఋఉత్ష్ట్ర =వఽఽఎ) ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి
సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది.సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. ప్రధానంగా పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చించారు. పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం ఇచ్చింది. అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం ఇచ్చారు. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. తితిదే



పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం ఇచ్చింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం లభించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇచ్చారు. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం ఇచచ్చింది. తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్
లిమిటెడ్‌కు జారీ చేసిన అనుమతులను రద్దు చేసి, కొత్తగా బిడ్‌లను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం
పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం ఇచ్చింది. ఇకపోతే నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు. అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు.
ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

## అనర్హత పిటిషన్‌ను కొట్టివేయాలి: స్పీకర్‌కు దానం నాగేందర్ వినతి

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అఫిడవిట్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న పిటిషన్‌ను కొట్టి వేయాలని స్పీకర్‌కు విన్నవించారు. "నేను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు నాకు సమాచారం లేదు. నేను 2024 మార్చిలో కాంగ్రెస్ సమావేశానికి వెళ్లాను. ఆ సమావేశానికి వ్యక్తిగత హోదాలో వెళ్లాను. మీడియా కథనాల ఆధారంగా నేను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావిస్తోంది. ఆ పార్టీ అనర్హత పిటిషన్‌లోని అంశాలపై మాత్రమే వివరణ ఇస్తున్నాను. గతంలో కోర్టు తీర్పులను అనుసరించి ఆ అనర్హత పిటిషన్ చెల్లుబాటు కాదు. అనర్హత పిటిషన్ తర్వాత పరిణామాలను అనుబంధ సమాచారంగా అంగీకరించవద్దు" అని దానం నాగేందర్ కోరారు. ఈ నెల 30న విచారణకు రావాలని దానం నాగేందర్‌కు స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## అమెజాన్‌లో 16వేల మంది ఉద్యోగులు తొలగింపు

మొదటి పేజీ తరువాయి
ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ (ూఝఓశీఅ) మరోసారి భారీ సంఖ్యలో లేఆఫ్ ప్రకటించింది. గతేడాది అక్టోబర్‌లో 14 వేల మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించగా.. తాజాగా 16వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నట్లు పేర్కొంది. ఈ విషయాన్ని సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గలెటీ అధికారికంగా వెల్లడించారు. 2023 తర్వాత ఈ స్థాయిలో ఉద్యోగులను తొలగించడం ఇదే తొలిసారి. అప్పుడు దాదాపు 27వేల మందికి అమెజాన్ లేఆఫ్‌లు ప్రకటించిన విషయం తెలిసిందే.తొలగింపు ప్రక్రియలో భాగంగా.. కార్పొరేట్ ఉద్యోగుల స్థానంలో జనరేటివ్ ఏఐను వినియోగించే యోచనలో ఉన్నట్లు అమెజాన్ పేర్కొంది. కరోనా సమయంలో తీసుకున్న ఉద్యోగుల సంఖ్యలో భారీగా కోత విధిస్తున్నట్లు తెలిపింది. పలు విభాగాలను తగ్గించి, భాగస్వామ్యం పెంచడం, పాలనా వ్యవస్థలను తొలగించే ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించింది. అయితే, ఏయే విభాగాల్లో ఈ తొలగింపులు ఉంటాయనే విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.అక్టోబర్‌లో చేపట్టిన సంస్థాగత మార్పులు పూర్తయ్యాయని వెల్లడించిన గలెటీ.. అంతర్గతంగా కొత్త రోల్ వెతుక్కునేందుకు అమెరికా ఉద్యోగులకు 90 రోజుల గడువు ఇస్తున్నామని చెప్పారు. ఆలోగా కొత్త రోల్‌ను ఎంచుకోని వారికి నిబంధనల ప్రకారం ఇతర ప్రయోజనాలు అందిస్తామన్నారు. ఈ మార్పులు చేస్తూనే వ్యూహాత్మక విభాగాల్లో నియామకాలు కొనసాగిస్తామన్నారు.

# మేడారం జాతరలో జనసందడి

మొదటి పేజీ తరువాయి
చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి,



వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు.మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్టించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# కల్తీ నెయ్యిపై జగన్ బుకాయింపు

మొదటి పేజీ తరువాయి
పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు. వందలకోట్ల కుంభకోణానికి పాల్పడటమే కాకుండా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వైసీపీ కుట్రలను ధీటుగా తిప్పికొట్టడంతో పాటు వారి భాగోతాన్ని ప్రజల్లోనే ఎండగడదామని మంత్రులతో జరిగిన సమావేశంలో నారా లోకేశ్ సూచించారు.ఁూగా.. తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఇటీవల తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ చార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు కూడా ఉన్నారు. 2019 నుంచి 2024 వరకు రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి ఉపయోగించారని సిట్ దర్యాప్తులో తేలిన సంగతి తెలిసిందే.

# మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

మొదటి పేజీ తరువాయి
ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## అజిత్ పవార్ విమాన ప్రమాదానికి కారణమదే! : రామ్మోహన్ నాయుడు



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురైన ఘటన పై పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ప్రాథమిక సమాచారం మేరకు.. ప్రమాద సమయంలో బారామతి ఎయిర్‌పోర్టులో విజిబులిటీ చాలా తక్కువగా ఉన్నట్లు తేలిందన్నారు. రన్‌వే కనిపిస్తుందా లేదా అని పైలట్లను బారామతి ఏటీసీ అధికారులు అడిగారని, కనిపించడం లేదనే సమాధానం వచ్చిందన్నారు. దాంతో విమానం గాల్లో కొంతసేపు చక్కర్లు కొట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు.
రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో రన్‌వే కనిపిస్తుందా అని ఏటీసీ అడిగినప్పుడు పైలట్లు సానుకూలంగా స్పందించారని తెలిసిందన్నారు. దీంతో ల్యాండింగ్ కోసం ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చిందని.. ఆ వెంటనే విమానం కూలిపోయిందన్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం కోసం చూస్తున్నామని, దీనిపై పారదర్శకంగా పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామన్నారు. ఇందుకోసం ఇప్పటికే డీజీసీఏ, ఏఏఐబీ (ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) బృందాలు పుణె చేరుకున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు.
అంతకుముందు ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు స్పందిస్తూ.. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్నాయి. పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే మేడే కాల్స్ (మీఎఋఎ) రాలేదని వెల్లడించినట్లు సమాచారం.

# మధ్యాహ్న భోజన ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశాలు**

జన సముద్రం న్యూస్, కోహెడ, జనవరి 28: (కోహెడ ప్రసాదరావు)





సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి బుధవారం ఆకస్మికంగా తనికి చేశారు. ఆహార పదార్థాలు అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, సాంబారు పరిశీలించారు. కూర నాణ్యత మెరుగుపరచాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు కొలత ప్రకారం వంట చేసేలా మానిటర్ చెయ్యాలని టీచర్లను ఆదేశించారు. విద్యార్థులకు కడుపు నిండా తినేలా సరిపడినంత అన్నం కూరలు పెట్టాలని మీ ఇష్టానుసారం పెడితే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థులకు మరల అన్నం, కూరలను వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలి వంట సిబ్బందిని ఆదేశించారు. భోజనం చేస్తున్నపుడు విద్యార్థులు లేవకూడదని తెలిపారు. విద్యార్థుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. భోజనం ఎలా ఉంది రోజు ఎలా పెడుతున్నారని అడగ్గా బాగానే ఉందని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఒక్క మెతుకు కింద పడకుండా శుభ్రంగా నెమ్మదిగా తినాలని విద్యార్థులకు సూచించారు. డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలు చెత్త లేకుండా శుభ్రంగా ఉంచాలని స్కావెంజర్ ను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం చదువు విషయం లో రాజీ పడవద్దని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

అంతకుముందు ప్రాంగణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలను తనికి చేసి మంచి ఆహారం అందించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పిల్లలు చాలా ముద్దుగా ఉన్నారని బాగా తిని ఆడుకోవాలని సూచించారు.

# ఆపదలో అపన్న హస్తం సీఎం సహాయనిధి

**సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**లబ్ధిదారులకు అందచేసిన కాంగ్రెస్ నాయకులు**

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 28: (కోహెడ ప్రసాదరావు)




సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలోని పలువురు పేదలకు సీఎం సహాయ నిధి కింద చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా మన హుస్నాబాద్ శాసనసభ్యులు, బీసీ సంక్షేమ శాఖ, రవాణ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో లబ్ధిదారులకు అందజేసినట్లు వారువెల్లడించారు.సీఎం సహాయ నిధి లబ్ధి దారులలోవంగర గాల్ రెడ్డి,కళ్లెం రాజు లకు 20వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేయగా, పిల్లి రాజయ్య కు 17,500 చెక్కును అందజేశారు. తమ కుటుంబాలకు సీఎం సహాయనిధి చొప్పున ఆర్థిక సహాయం అందడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం కనబరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్, ఐ ఎన్ సి సముద్రాల గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం సత్తయ్య, ఉపాధ్యక్షులు మరియు 5వ వార్డ్ మెంబర్ గట్టు శ్రీనివాస్, ఐ ఎన్ సి యూత్ ప్రెసిడెంట్ గడ్డం రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, ఎలుగుమెట్ల సుధాకర్ రెడ్డి, పున్నం యాదయ్య, ఉప్పుల వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షులు చేర్యాల తిరుపతి, పిల్లి మహేందర్, ఇసంపల్లి తిరుపతి పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మల పోరాట స్పూర్తిని కొనసాగిద్దాం తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల స్వరాజ్యాన్ని స్థాపిద్దాం

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు**

ఎల్కతుర్తి జనవరి 29 (జనసముద్రం)




మేడారం స్వరాజ్యంపై కాకతీయ రాజులు చేసిన అధర్మయుద్ధాన్ని ఎదుర్కొని మేడారం రాజ్య ప్రజలను రక్షించిన రక్షకులు పగిడిద్దరాజు సమ్మక్క సారలమ్మ మహారాణులే తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు పోరాటస్ఫూర్తి ప్రదాతలు అని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు

కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు తనకు కప్పం కట్టమని మేడారం పగిడిద్దరాజును ఆదేశిస్తే తాము పన్ను కట్టమని మేడారం స్వతంత్ర స్వరాజ్యమని చాటి చెప్పారు అధర్మ యుద్ధానికి వచ్చిన కాకతీయ సైన్యంపై పగిడిద్దరాజు కుటుంబం విరోచిత పోరాటం చేసి మేడారం ప్రజలకు రక్షకులుగా నిలిచారు సమ్మక్క మహారాణి ఒక చేతిలో బల్లెం మరో చేతిలో ఖడ్గం చేతబోని కాకతీయ సైన్యాన్ని ఆడ పులి వలె వెంటాడి వేటాడి కాకతీయులను భయభ్రాంతులకు గురి చేసింది సమ్మక్క సారలమ్మ మహారాణులు స్వధర్మాన్ని స్వరాజ్యాన్ని రక్షిస్తూ ఒక విరోచిత పోరాట పటిమను స్ఫూర్తిని భావితరాలకు అందించారు అని అన్నారు నేడు మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరూ మేడారం పగిడిద్దరాజు సమ్మక్క సారలమ్మల స్వరాజ్యాన్ని పునర్జీవింపజేయడం కోసం ప్రజాస్వామ్యంలో ఓటు అనే జ్ఞానఖడ్గంతో మూలవాసుల స్వరాజ్యాన్ని నిర్మించు కోవాలని అన్నారు సమ్మక్క సారలమ్మల సాక్షిగా బహుజన ప్రజలందరూ వజ్రాయుధం లాంటి ఓటు హక్కును మనీ మద్యం మాంసం లాంటి ప్రలోభాలకు అమ్ముకోకుండా స్వధర్మ మార్గంలో ఉంటామని ప్రతిమ భూని తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల స్వరాజ్యాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# కులవృత్తిలో రాటుదేలిన యోధుడు పట్టువదలని విక్రమార్కుడు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 28





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామాని కిచెందిన కొండ.వెంకటరమణ గౌడ్ 85 సంవత్సరాలు వయస్సు

ఇప్పటికీ అతను వృత్తిలో 65 సంవత్సరాల నుండి గీత కార్మికునిగా తాటి చెట్లను ఈత చెట్లను అతను వృత్తిని కొనసాగిస్తూ ఇప్పటికీ తాటి చెట్ల నుండి కల్లు తీస్తూ వృత్తిని నమ్ముకొని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఎంతోమందికి మన వృత్తి మనకు ముఖ్యమని తన వృత్తిని ఎదుటివారికి చెప్పడమే కాకుండా ఎంత ధనవంతులైన మన కులవృత్తినిమనం మానుకోవద్దని ఈ కాలంలో మత్తుకు మద్యానికి బానిసలవుతున్నటువంటి యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు యువకులకు మరియు ప్రతి ఒక్కరికి మందు బీరు ముఖ్యం కాదు మద్యం మానుకోండి చెట్లనుండి తీసే కల్లు ఆరోగ్యానికి. చాలా మంచిదని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు వృత్తి మానుకుంటే మనకు జీవనోపాధి లేదంటూ వృత్తి చేస్తూ ఎదుటి వారి ఆరోగ్యాలను కూడా చూడాలని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న కొండ వెంకటరమణ గౌడ్

# జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో ఎన్నికలు

**72 వార్డులు... 176 పోలింగ్ కేంద్రాలు**

**ఈనెల11న పోలింగ్**

**13 తేదీన ఫలితాలు**

**పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడి**

జన సముద్రం న్యూస్, కోహెడ, జనవరి 28: (కోహెడ ప్రసాదరావు)



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 ప్రక్రియలో మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి వెల్లడించారు. ఈ మేరకు జిల్లాలోని చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం, దుబ్బాక మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి బుధవారం పరిశీలించారు.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,** మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేశారని పేర్కొన్నారు. జిల్లాలో చేర్యాల, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఈ రోజు నుండి 3 రోజుల పాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా మున్సిపల్ సెంటర్ లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ హైమావతి వెల్లడించారు. 4 మున్సిపాలిటీల్లో 72 వార్డులలో 176 పోలింగ్ స్టేషన్ లలో ఫిబ్రవరి 11 వ తేదీన పోలింగ్, 13 వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం సెంటర్ చుట్టు 100 మీటర్లలో 144 సెక్షన్ అమలుతో పాటు నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నామిని అభ్యర్థి సెంటర్ కి వచ్చిన సమయం నుండి నామినేషన్ వేసి బయటికి వెళ్ళే సమయాన్ని నోట్ చేసుకుని మొత్తం ప్రక్రియను వీడియో తీయించాలని మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. నామినేషన్ సెంటర్ లో ఫోన్ అనుమతి లేదని అన్ని సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు.

# స్కూల్ బస్ బోల్తా...పలువురు విద్యార్థులకు గాయాలు...

**రోజు రోజుకు దారణగా మారుతున అప్పాజన్పన్ నుండి బీజాపూర్ వెళ్ళే రహదారి...**

**మృగవని వద్ద బసు బోల్తా విద్యార్థులకు గాయాలు...**

**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

జనసముద్రం న్యూస్ జనవరి 28 మొయినాబాద్ మున్సిపల్



స్కూల్ బస్ బోల్తా కొట్టి విద్యార్థులకు గాయాలైన ఘటన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మృగవని పార్కు వద్ద చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బండ్లగూడ జాగీర్ లోని హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్కూలుకు చెందిన టీజీ 07వీ 2935 గల బస్సు హైదరాబాద్ నుంచి మొయినాబాద్ వెళ్తున్న సమయంలో మృగావని పార్కు వద్దకు చేరుకోగా.. ముందున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో బస్సులో విద్యార్థులు ఉన్నారు. ప్రమాదం కారణంగా పలువురు విద్యార్థులు గాయపడడంతో వారిని స్థానిక ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. ప్రమాదం కారణంగా హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# అయ్యప్ప వాటర్ సొల్యూషన్ నూతన షాపు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన జనసేన పార్టీ ఇంచార్జ్

**ఎస్బిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ కోర్ర చందు నాయక్**

జన సముద్రం న్యూస్ జనవరి 28. దేవరకొండ.నల్గొండ జిల్లా



దేవరకొండ పట్టణం కొండమల్లేపల్లి చౌరస్తాలో అయ్యప్ప వాటర్ సొల్యూషన్స్ సేల్స్ అండ్ సర్వీస్ నూతన షాపు ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్ చేతుల మీదుగా మొదటి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అనంతరం కొర్ర చందు నాయక్ మాట్లాడుతూ.యువత ఎవరో వచ్చి ఏదో చేస్తారని నమ్ముకోకుండా వాళ్ల సొంత ఆలోచనతో వాళ్ళ కాళ్ళపై వాళ్లు నిలబడి ముందుకెళ్లాలి ప్రొప్రైటర్ క్రాంతి కుమార్ కి చందు నాయక్ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు షాప్ యజమానులు చందు నాయక్ గారికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో చందు నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటి వెంకట్ రెడ్డి అనుచరుడు కంటి వైద్యులు శివ, జనసేన పార్టీ నాయకులు పిట్ల సిద్దు, జనసేన పార్టీ చింతపల్లి అధ్యక్షులు శివ, యూట్యూబ్ స్టార్ ఆర్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవ పురస్కారం గ్రహిత జింకల రామ్మూర్తినీ సన్మానం ఘనంగా సన్మానించిన రాయపట్నం గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి అందించే ఉత్తమ సేవ పురస్కార ప్రశంస పత్రాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ నుండి మధిర మున్సిపాలిటీ ఉద్యోగి ,రాయపట్నం గ్రామ వాస్తవ్యులు జింకల శ్రీరామ్మూర్తి పొందిన సందర్భంలో ఈరోజు రాయపట్నంలో గ్రామ సర్పంచ్ గోళ్ళ గోపి మరియు గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు..

# మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 28, 2026:






2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చెన్నూర్ సి. ఐ. బన్సీలాల్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు లోబడి నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరి సిరిపురం మధుకర్ జనవరి 28, 2026:






2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు,

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 28, 2026:






బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనులు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అన్ని బొగ్గు కంపెనీల జనరల్ మేనేజర్లతో మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలపై తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మాట్లాడుతూ గనులు మూసివేసిన తర్వాత సంబంధిత ప్రాంతాలను స్థిరీకరించి సామాజిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీ లలో భాగంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలని, గనుల మూసివేతకు ముందు, తరువాతకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మైనింగ్ చేయడం ద్వారా సంబంధిత ప్రాంతాలలో ప్రకృతి దెబ్బతింటుంది అనే భావనను ప్రజలలో తొలగించాలని, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యా జిల్లాలో మూసి వేయబడిన బొగ్గు గనుల ప్రాంతంలో హాస్పటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మూసివేయబడిన బొగ్గు గనుల పరిసర ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి కొరకు 115 కోట్ల రూపాయలు మంచిర్యాల జిల్లాకు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు గనులు మూసి వేయబడిన ప్రాంతాలలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, గనులు భూగర్భ శాఖ ఎ.డి. జగన్ మోహన్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జి.ఎం. సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ మేనేజర్లు వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

జనసముద్రం న్యూస్ జనవరి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య



కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లతగత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమికందువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారురాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కందువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# “షాబాద్ మండల ఉత్తమ ఎమ్మార్వోకు ఘన సన్మానం”

**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

జనసముద్రం న్యూస్ జనవరి 28 షాబాద్



రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలానికి చెందిన ఎమ్మార్వో ఎండి. అన్వర్ ఉత్తమ ఎమ్మార్వోగా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను బీసీ సేన నాయకులు కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ , ఎమ్మార్వో ఎండి. అన్వర్, ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, న్యాయ సమనాత్వంతో విధులు నిర్వహించి నందుకుగాను ఎండి. అన్వర్‌కు ఈ అవార్డు దక్కడం సంతోషకరమైన విషయం అని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్వోగా ఆయన అందిస్తున్న సేవలు మండల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి, పద్మా రెడ్డి, విట్టలయ్య, అబ్బాస్,తో పాటు పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందిస్తూ భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎండి. అన్వర్,కు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జిగా గోలి రాజేశ్వరరావు నియామకం

**17, 19 కౌన్సిలర్ వార్డుల ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించినందుకు ధన్యవాదాలు రాజేశ్వర రావ్**

ఎల్కతుర్తి జనవరి 28(జనసముద్రం)



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17, 19 కౌన్సిలర్ వార్డుల ఎన్నికల ఇన్‌చార్జిగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి గోలి రాజేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి పురపాక ఎన్నికలలో మంచి ఫలితాలకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి - భీమ్ భరత్ గారు

**ఏ ఐ సి సి సెక్రటరీ విశ్వనాథం గారు హజరయ్యారు..**
**వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి**
**పేదల కడుపు నింపే ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదులి**
**చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు**
**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

జనసముద్రం న్యూస్ జనవరి 28 చేవెళ్ల



మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామంలో (25 ఆదివారం నాడు) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని గౌరవ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి సూచనలతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం కు నిరసనగా,రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామం లో పెద్ద ఎత్తున లిరంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు/రాష్ట్ర, టీ యు ఫ్ ఐ

# మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 28, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, మంచిర్యాల మున్సిపల్




కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం



పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ.

చింతపల్లి బుధవారం 28 జనసముద్రంన్యూస్.

చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని నెరవేర్చుకోవాలంటే కష్టపడి, ఇష్టంతో చదివి పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మన గమ్యం చేరాలంటే మనకు ఉన్న ప్రధాన ఆయుధం చదువే అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను




అందించడం జరుగుతోందని, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లోనూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇది తమకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ గేమ్స్ మరియు అనవసరమైన విష సంస్కృతికి ఆకర్షితులు కాకుండా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల శ్రమను వృథా చేయకుండా, పాఠశాలకు, గ్రామానికి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
నేటి సమాజంలో చాలామంది చెడుకు




త్వరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని, దాన్ని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుంచే మార్పు మొదలవ్వాలని తెలిపారు. అనంతరం పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆరేకంటి మురళి, ఉపాధ్యాయులు రమేష్, లక్ష్మణ్, మోహన్‌లాల్, యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాలకు అడ్డుకట్ట వేయాలి

**గ్రామ నర్సరి మరియు గ్రామ అవసరాల కోసం ఇట్టి భూమిని కేటాయించాలి**

**తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**

చింతపల్లి జనవరి 28 జనసముద్రంన్యూస్

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,



గ్రామంలోని ప్రభుత్వ భూమిని గ్రామ నర్సరీతో పాటు గ్రామ అవసరాల కోసం కేటాయించాలని కోరారు. తీదేడు గ్రామ సర్వే నెంబర్ 3/61/ఆలో ఉన్న సుమారు 20 గుంటల ప్రభుత్వ భూమి చుట్టూ 24 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బోరు, పైప్‌లైన్ ఏర్పాటు చేసి కడీలు నాటినట్లు తెలిపారు. అలాంటి ప్రభుత్వ భూమిని ప్రస్తుతం కొందరు అక్రమంగా కబ్జా చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ బోరు ఉన్న భూమిని వ్యక్తిగతంగా స్వంతం చేసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అలాగే, ఎలాంటి పొజిషన్ సర్టిఫికెట్ లేకుండా పాసు పుస్తకాలు సంపాదించి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ ఇతరులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న దాసరి మారయ్యపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, బొడ్డు పార్వతమ్మ, గంటెల అలివేలు సోమయ్య, రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు మర్రు రామారావు, సోనగంటి గోవర్ధనాచారి, మర్రు శ్రీనివాస రావు, కాయితి బచ్చిరెడ్డి, వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల సత్తయ్య, వీరమల్ల జగదీష్, కాయితి బుచ్చిరెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మెండె రాములు తదితరులు హాజరయ్యారు.

# ఆమనగల్ మున్సిపాలిటీ గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం.

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్ మున్సిపాలిటీ 6 వార్డు గుర్రం గుట్టకు చెందిన ప్రజలు బల్బీర్ సింగ్, గోవింద్ సింగ్,ఆనంద్ సింగ్,తుఫాన్ సింగ్,నర్సింగ్,దీపక్ సింగ్,శక్తి సింగ్ హతియార్ సింగ్ గోగిళ్ల చంటి,గొగ్గిళ్ల నారాయణ,గోగిల జగతి,ఎరుకలి పోచయా. చెదురు వెల్లి సురేష్ గౌడ్. భారతీయ జనతా పార్టీ లో చేరారు వారికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు



ఆచారి. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఆమనగల్ మున్సిపాలిటీ 6వ వార్డు బిజెపి అభ్యర్థి నేనావత్ నరేందర్. భారీ మెజార్టీతో గెలిపించాలని తల్లోజు ఆచారి. కండె హరి ప్రసాద్. కోరారు. కావున ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడాలి ఎల్లప్పుడూ మీకు తోడుగా నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాంలో మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్. బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలదే కీలకపాత్ర : తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ.

పినపాక, జనవరి 28, జన సముద్రం న్యూస్.

విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను పినపాక తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రజా సమస్యలను వెలుకి తీస్తూ అధికారులకు చేరవేయడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేటి పోటీ పత్రికా రంగంలో విజన్ ఆంధ్ర పత్రిక ప్రజల మన్ననలను పొందుతూ నిష్పక్షపాత వార్తలతో ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, ప్రజాసమస్యలపై స్పందిస్తూ సమాజ హితాన్ని



దృష్టిలో ఉంచుకుని విజన్ ఆంధ్ర పత్రిక కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు, విజన్ ఆంధ్ర ప్రతినిధి కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్, జమ్మికుంటలలో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 జనవరి

హుజురాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం క్షేత్రస్థాయిలో పర్యటించారు.
ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు.

**ముఖ్య పర్యవేక్షణ అంశాలు:**

నామినేషన్ కేంద్రాలు: హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.
స్ట్రాంగ్ రూమ్‌లు & కౌంటింగ్ కేంద్రాలు: హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో



ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.
భద్రతా సూచనలు: ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు.
ఈ పర్యటనలో సిపితో పాటు హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో సమ్మక్క,సారక్క జాతర ఘనంగా





**భక్తులు క్రమశిక్షణతో పోలీసు శాఖకు సహకరించాలి ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్**

ఎల్కతుర్తి జనవరి 28 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క,సారక్క జాతర కార్యక్రమాలు ప్రశాంతమైన వాతావరణంలో కొన సాగుతున్నాయి. సారలక్క చిలకల గుట్ట వనం నుండి సారలమ్మ గద్దపైకి ప్రవేశించడంతో జాతరకు ప్రత్యేక వైభవం వచ్చింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జాతర కార్యక్రమాలు పూర్తిగా శాంతియుతంగా, భక్తుల సహకారంతో సాగుతున్నాయని ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## నయీం కేసులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు

హైదరాబాద్: గ్యాంగ్‌స్టర్ నయీం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. గ్యాంగ్‌స్టర్ నయీం తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి పలువురి ఆస్తులను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు గుర్తించిన ఈడీ.. రంగారెడ్డి జిల్లా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ వ్యవహారంలో పాశం శ్రీనివాస్, హసీనాబేగం, మహ్మద్ తాహెరా బేగం, సలీమ బేగం, అబ్దుల్ సలీం, అహెలా బేగం, సయ్యద్ నీలోఫర్, అంజుమ్, ఆరిఫ్, హీనాలను నిందితులుగా చేర్చింది.
మొదట ఆస్తులను గుర్తించి, తర్వాత యజమానులను బెదిరించి నయీం తన అనుచరులు, కుటుంబ సభ్యుల పేర్లపై బదిలీ చేయాలని ఒత్తిడి తెచ్చేవారని ఈడీ పేర్కొంది. యజమానులు అంగీకరించకపోతే వారిని లేదంటే.. వారి కుటుంబ సభ్యులను అపహరించి సబ్ రిజిస్ట్రార్



# నిజంగా నేను నటించగలనా

"ది రాయల్స్' సిరీస్‌ను ప్రేక్షకులు చూడటం సంతోషంగా ఉన్నప్పటికీ.. దాని గురించి వచ్చిన విమర్శలు నన్ను కదిలించాయి" అని అంటోంది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. వైవిధ్యమైన పాత్రలతో వెండితెరపై మెరుస్తూనే.. థ్రిల్ పంచే సిరీస్‌లతో ఓటీటీ వేదికగా కూడా సత్తా చాటుతోంది. భూమి ప్రధాన పాత్రలో నటించిన సిరీస్ 'దల్దాల్'. ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో డీసీపీ రీటా పాత్రలో నిందితుల్ని పరుగులు పెట్టించడానికి సన్నద్ధమవుతోంది. ఈ సిరీస్ ఈ నెల 30న రానుంది. ఈ నేపథ్యంలోనే రాబోయే సిరీస్, తనపై వచ్చిన విమర్శల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకొంది భూమి.

"దల్దాల్' అనేది ఒక క్రైమ్ థ్రిల్లర్. ఇందులో నేను యాంటీ హీరోగా కనిపిస్తా. అధిక ప్రాధాన్యత ఉన్న ఈ పాత్రలో నటించేందుకు చాలా థ్రిల్‌గా ఫీల్ అయ్యాను. ఇలా మహిళలే కేంద్రంగా చేసుకొని మరిన్ని కథలు రావాలని కోరుకుంటున్నా. నేను ఎంచుకునే ప్రతి పాత్రలోనూ నా ప్రాణం పెట్టి పని చేస్తా. ఇందులో నటించడం ఎంత సంతోషంగా ఉందో అన్ని సవాళ్లను కూడా ఎదుర్కొన్నాను".

### ఏ షూటింగ్‌కు వెళ్లలేదు

"గతేడాది నేను నటించిన 'ది రాయల్స్' సిరీస్‌పై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవన్నీ నన్ను చాలా నిరుత్సాహపరిచాయి. మానసికంగా అలసిపోయాను. ఆ ఎదురుదెబ్బతో.. ఒక నటిగా, వ్యక్తిగా నేను ఎవరో అనే దానిపై అవగాహనను పూర్తిగా కోల్పోయా. అందుకే నేను వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఆ విమర్శలు.. నన్ను సినిమా సెట్ నుంచి దాదాపు తొమ్మిది నెలల పాటు దూరంగా ఉండేలా చేశాయి. జూన్ నుంచి ఏ షూటింగ్‌కు వెళ్లలేదు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఎన్నో ప్రశ్నల్ని ఎదుర్కొన్నాను".

### నాలో ప్రతిభ ఉందా


"నా నటనకు ఉపయోగపడే నిజమైన అనుభవం నాలో ఏమీ మిగల్లేదు అనిపించింది. అది నన్ను ఇంకా భయపెట్టింది. నాకు ఎప్పుడూ ఒక భయం ఉంటుంది. అదేంటంటే.. నేను ఎప్పుడూ ఒక సాధారణ నటిగా మిగిలిపోకూడదని అనుకుంటా. ఆ స్థాయికి కూడా చేరుకున్నా. కానీ వాస్తవాల్ని, విమర్శల్ని అంగీకరించడం ముఖ్యం. అయినా నేను ఏం చేయగలనో నాకు తెలుసు. 'ది రాయల్స్'పై వచ్చిన ట్రోలింగ్స్ వల్ల అయోమయంలో పడ్డాను. దాంతో నా పాత సినిమాలను తిరిగి చూశా. నేను నిజంగా నటించగలనా నాలో ఆ ప్రతిభ ఉందా అని నన్ను నేను ప్రశ్నించుకున్నా. అంతగా ఆ విమర్శలు నన్ను కదిలించాయి".

### అన్నింటికీ దూరమైనా..

"నేనెప్పుడూ సినిమాల నుంచి ఇంత విరామం తీసుకోలేదు. చిత్రీకరణల నుంచి దూరంగా ఉన్నప్పుడు అడ్వాన్స్‌గా తీసుకున్న డబ్బును కూడా తిరిగి ఇవ్వాల్సి వచ్చింది. ఇది కేవలం సినిమాలను తిరస్కరించడం మాత్రమే కాదు.. మీడియాలో నా ఉనికిని తగ్గించుకోవడం. నేను అవార్డు కార్యక్రమాలు, ఫ్యాషన్ ఈవెంట్‌లకు కూడా హాజరు కానని చెప్పా. ఇలా నేను అన్నింటికీ దూరమైనా కూడా నా సొంతంగా నేను బతకగలనో లేదో తెలుసుకున్నా. విరామ సమయాల్లో ఖాళీగా లేను. పుస్తకాలు చదవడం, సినిమాలు చూడటం ప్రయాణించడం లాంటివి చేశా"

## అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా





రానున్న విషయం తెలిసిందే. ఎఎ23గా ఇది ప్రచారంలో ఉంది. ఇంకా షూటింగ్ కూడా ప్రారంభం కాని ఈ సినిమా అప్పుడే సోషల్ మీడియాలో రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఏకంగా ఈ థీమ్ సాంగ్‌పై ఇన్‌స్టాలో 3,55,000 రీల్స్ క్రియేట్ అయ్యాయి. కొన్ని రోజులుగా ట్రెండ్ అవుతోన్న 'ఎనిబిసనీటబీఇ। ఓ÷ూబ।'÷బి వీడియోకు ఈ సాంగ్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో 13 రోజుల్లోనే లక్షల రీల్స్ ఈ పాటతో క్రియేట్ అయ్యాయి. అత్యధిక రీల్స్ పొందిన థీమ్ సాంగ్‌గా ఈ పాట రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ టాప్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయికగా కనిపించనున్నారు. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా అట్లీ దీని గురించి మాట్లాడుతూ.. అద్భుతమైన అవుట్‌పుట్ కోసం నిద్ర లేని రాత్రులు గడుపుతున్నట్లు చెప్పారు. అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.




## బోర్డర్-3ని అనౌన్స్ చేసిన టీ సీరిస్

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు. ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.



## సెట్‌లో మమ్ముట్టికి సన్మానం

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అదూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.




## సుహాస్ మరో కామెడీ మూవీ హే భగవాన్

'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ మరియు శివాని నాగరం ఈ చిత్రంతో మరోసారి జంటగా నటిస్తున్నారు. ఎలాగైనా నాన్న బిజినెస్‌ను తాను టేకప్ చేయాలని తాపత్రయ పడే పాత్రలో సుహాస్ నవ్వులు పూయిస్తున్నారు. 'ఎంతో మంది ఇళ్లలో దీపాలు వెలిగించాడండీ..' అనే డైలాగులతో పాటు శివాని నాగరం జోక్స్ ఆకట్టుకుంటున్నాయి.

## పెళ్లి చూపుల నుంచి నేటి వరకు ఒత్తిడి తట్టుకుంటూనే ఉన్నా: తరుణ్ భాస్కర్

తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను 'స్టోరీ మేకర్'గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'ఓం శాంతి శాంతి శాంతిః' జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన 'పెళ్లి చూపులు' విజయాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది' అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు. సినిమా రిలీజ్ సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని స్పష్టం చేశాడు. విజయాన్ని సులభంగా స్వీకరించడం, అపజయాన్ని అధిగమించడం నిజమైన విద్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఈషా రెబ్బ నటించగా,



యూత్ ఫుల్ ఎలిమెంట్స్, హ్యూమర్, సెంటిమెంట్ అన్నీ తగినంత మేళవించ బడ్డాయని తెలిసింది. తరుణ్ తన ప్రత్యేకమైన శైలిలో కథను రాసి, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. కేవలం దర్శకుడిగా కాకుండా, నటుడిగా కూడా తన మార్క్ సినిమాలను కొనసాగిస్తూ, ప్రతి సినిమాతో లోకల్ కల్చర్ ను విశేషంగా ప్రతిబింబించాలను కుంటున్నారని ఆయన చెప్పినారు. తరుణ్ భాస్కర్ ఈ ప్రయాణంలో ఒక బలమైన పాఠాన్ని అందించారు. విజయం వచ్చినా, విఫలం అయినా, దానిని తట్టుకోవడమే నిజమైన గెలుపు. 'పెళ్లి చూపులు' నాటి ఆందోళనల నుండి నేడు 'ఓం శాంతి శాంతి శాంతిః' వరకు ఆయన నిరంతర కృషి, క్రియేటివిటీ, ధైర్యం యువ దర్శకులకు మార్గదర్శకం. జనవరి 30న విడుదలయ్యే ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,జనవరి 29,2026

## డా.బి.ఆర్. అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

కంభం జనవరి 28 (జన సముద్రం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో కంభం, మార్కాపురం జిల్లాల్లోని డా. బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ (6,7,8,9,10 తరగతులు) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అర్హత కలిగిన ఎజ, ఎూ, దీజ, ఎజ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి పూర్తి వివరాలు, అర్హతలు, తేదీలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వెబ్‌సైట్ : https:apbragcet.apcfss.in

దరఖాస్తు చివరి తేదీ : 19-02-2026





**వివరాల కోసం:**

9849281272, 9959843886

ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఓ, ప్రకాశం జిల్లా మరియు కంభం గురుకుల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.

## పౌరసరఫరాల శాఖ ఏఎస్ఓ వి. శ్రీనివాసులు కి పత్రిక క్యాలెండర్ల అందజేత

విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్

పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ (ASO) వి. శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసిన పత్రికా ప్రతినిధులు, వారికి నూతన సంవత్సర క్యాలెండర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ మాట్లాడుతూ, సమాజంలో పత్రికా రంగం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరియు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ టైమ్స్ ఎడిటర్ బాపట్ల సుధీర్, టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్ కుమార్,




పెన్ షాట్ జిల్లా ఇన్చార్జి రేమల్లి రాజేష్, జనసముద్రం సుబ్రహ్మణ్యం సురేష్ తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా జరిగిన భగవద్గీత అర్థ శతాబ్ది వార్షికోత్సవ వేడుకలు

జనసముద్రంన్యూస్, మాచర్ల,పల్నాడు జిల్లా, జనవరి 28;

భగవద్గీత అర్థ శతాబ్ది వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ముగిశాయి. మాచర్ల పట్టణంలోని గీతా గురూజీ నిలయంలో ఈనెల 23 నుండి ప్రారంభమైన భగవద్గీత 50వ వార్షికోత్స వేడుకలు బుధవారం భగవద్గీత తత్వము, బ్రహ్మజ్ఞాన యజ్ఞము, సప్తవరణ సాహితముగా చతుర్వేద మంత్రోచ్చారణ తో, కర్పూరం తో నిర్వహించారు. గురువారం స్థానిక బివిస్సార్ కళ్యాణ మండపంలో ఉదయం 10 గం.ల నుండి గీతా ప్రచార మండలి జ్ఞానాశ్రమ సత్సంగం, సప్తహ దీక్షతో, గీత తత్వ బ్రహ్మజ్ఞాన యజ్ఞము అనంతరము సత్సంగ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గీతామాత ముప్పవరపు సీతాదేవి తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకుపూర్ణాహుతి కార్యక్రమం సర్వజీవశ్రేయస్సు, సర్వలోక శాంతి కొరకు జరుగుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా గీతా గురూజీ, జ్ఞానాశ్రమాధిపతి



పందిరిశ్రీశైలంభక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ.. భ్రమలను, బాధలను భస్మ పటలం చేసి ఆనందము నందించునది 'భగవద్గీత' అని అన్నారు.

ఈకార్యక్రమంలో ఎం.శ్రీనివాసు, కాశీ విశ్వనాథ స్వామి, బాలస్వామి, మల్లేశ్వరి, ముప్పవరపు గాంధీ, స్వప్న, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లిలో చైన్ స్నాచ్స్
## పోలీసులను బురిడీ కొట్టించిన రిటైర్డ్ టీచర్

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 జనవరి:-

అన్నమయ్య జిల్లా మదనపల్లె లో మంగళవారం రాత్రి స్థానిక కలెక్టరేట్ వద్ద, రోడ్డుపై ఉన్న రిటైర్డ్ టీచర్ ఎంఎన్ జయలక్ష్మి దగ్గర బైక్‌పై హెల్మెట్ ధరించి వచ్చిన దొంగలు బంగారు చైన్ లాక్కొన్నారు. అయితే ఆమె ఆ సమయంలో ప్రతిఘటించి గట్టిగ బిగపట్టడంతో, చైన్ కిందపడి పోయింది. స్థానికులు గుర్తించి బాదితురాలికి చైన్ తిరిగి అప్పగించారని తెలిసింది.

అయితే ఆ రిటర్డ్ టీచర్ తన వంకర బుద్ధితో పోనిచ్చు కోలేదు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రాత్రి చైన్ పోయిందని ఫిర్యాదు చేయగా, పోలీసులు ఆఘమేఘాలపై స్పందించారు. 22గ్రాముల చైన్ పోయినట్లు పోలీసులు కేసు కూడా నమోదు మోదుచేశారు. ఘటనా స్థలికి బుధవారం విచారణకు వెళ్లిన పోలీసులకు ఆమె వద్ద దొంగలు 1 లేదా 2 గ్రాముల చైన్ తప్ప మిగిలిన చైన్ తక్షణమే ఆమెకు స్థానికులు అప్పగించామని చెప్పడంతో పోలీసులు కంగుతిన్నారు. ఈ కేసును మదనపల్లి వన్ టౌన్ సిఐ మరియు వన్ టౌన్ ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమార్కుల గుండెల్లో 'డ్రోన్' వణుకు..!

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 జనవరి:

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై అన్నమయ్య జిల్లా పోలీసులు సరికొత్త వ్యూహంతో విరుచుకుపడుతున్నారు. మారుమూల అటవీ ప్రాంతాలు, పొలాల్లో రహస్యంగా కోడి పందాలు, జూదం నిర్వహించే అక్రమార్కుల ఆట కట్టించేందుకు అత్యాధునిక డ్రోన్ నిఘాను ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, బుధవారం జిల్లావ్యాప్తంగా డ్రోన్లతో ఆపరేషన్ నిర్వహించారు.

సాధారణంగా పోలీసులు చేరుకోలేని దట్టమైన అటవీ ప్రాంతాలు, చెరువులు, కొండ కోనలను అక్రమార్కులు తమ స్థావరాలుగా మార్చుకుంటున్నారు. వాహనాల శబ్దం వినిపించగానే తప్పించుకునే జూదరులను పట్టుకునేందుకు పోలీసులు 'డ్రోన్ల'ను రంగంలోకి దించారు. ఈ డ్రోన్లు ఆకాశం నుంచి నిందితుల కదలికలను,వారివాహనాలను స్పష్టంగా బంధిస్తున్నాయి. ఈ విజువల్స్ ఆధారంగా పోలీస్ బృందాలు మెరుపు దాడులు చేస్తూ అక్రమార్కులకు చెక్ పెడుతున్నాయి.

**తప్పించుకోవడం అసాధ్యం:**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. "చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎక్కడ



దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదు. డ్రోన్ నిఘా కారణంగా ప్రతి కదలిక రికార్డ్ అవుతుంది. పోలీసులు రావడం చూసి తప్పించుకోవచ్చని భావించే వారి భ్రమలను పటాపంచలు చేస్తూ, సాక్ష్యాధారాలతో సహా పట్టుకుంటాం" అని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా జూదం, కోడి పందాలు లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లా ప్రశాంతత కోసం ప్రజలంతా సహకరించాలని కోరడమైనది.

## పదవతరగతి స్టడీ అవర్స్ తనిఖీ.

పుల్లల చెరువు,జనవరి 29 జనసముద్రం న్యూస్.




మండలం లోని మురికిమళ్ళ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా స్టడీ అవర్స్ ను ఎంఈవో 2 ఇందిరాప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు.యాక్షన్ ప్లాన్ లో భాగంగా జరుగుతున్న ఇంగ్లీష్ స్లిప్ టెస్ట్ ను ఆమె పరిశీలించారు.విద్యార్థులందరు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను సద్వినియోగం చేసుకొని 10 వ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడుతల.బయన్న,ఆంగ్ల ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్,విద్యార్థులు పాల్గొన్నారు

## చింతలపూడి కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ బంగారు చోరీ కేసు ఛేదన నిందితుడి అరెస్ట్.
### - సుమారు ఏడు కోట్ల విలువైన 4.49 KG ల బంగారు ఆభరణాలు స్వాధీనం







జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి 28

చింతలపూడి పట్టణంలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ లో 09.09.2025 ఉదయం 11 గంటల సమయంలో ఆడిట్ నిమిత్తం హెడ్ ఆఫీసు నుండి వచ్చిన ఆడిటర్ వల్లమూడి ఉమా మహేశ్ నిబంధనలకు విరుద్ధంగా లాకర్లలోని మొత్తం బంగారాన్ని బయటపెట్టి ఆడిట్ నిర్వహించాడు. సాయంత్రం సమయంలో బ్రాంచ్ మేనేజర్ బయటకు వెళ్లిన అవకాశాన్ని ఉపయోగించుకుని, క్యాషియర్‌ను కూడా బయటకు పంపి, ముందుగా తెచ్చుకున్న బ్యాగ్‌లో 378 కవర్లలో ఉన్న 4.490 కిలోల బంగారు ఆభరణాలు (సుమారు రూ.7 కోట్ల విలువ) వేసుకుని పారిపోయాడు.

ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏలూరుజిల్లాఎస్పీK.P.S.కిషోర్, IPS పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం ఏఎస్పీ శ్రీమతి ఆర్. సుస్మిత, IPS ఇంచార్జ్ డీఎస్పీ యు. రవి చంద్ర ఆధ్వర్యంలో చింతలపూడి సర్కిల్ పోలీసులు, జిల్లా సైబర్ సెల్ మరియు ఐటీ కోర్ సహకారంతో విస్తృత దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన వల్లమూడి ఉమా మహేశ్ (38 సం.), నివాసం: నాయుడుపేట, నెల్లూరు జిల్లా వారిని 28.01.2026 న అరెస్ట్ చేసి, చోరీకి గురైన మొత్తం బంగారాన్ని పూర్తిగా రికవరీ చేశారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

- 4.484 కిలోల బంగారు ఆభరణాలు (రూ.7 కోట్ల విలువ)
- మొబైల్ ఫోన్
- పచ్చరంగు షోల్డర్ బ్యాగ్

ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## వైసిపి సంస్థాగత బలోపేతం- మదనపల్లి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 జనవరి:-

అన్నమయ్య జిల్లా మదనపల్లి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో వైసిపి పార్టీ స్థాయి సమావేశం జరిగింది. కొత్తపల్లి పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పరిశీలకులు మనోజా రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్, బొమ్మన చేరవు గ్రామ పంచాయతీ సర్పంచ్, రూరల్ మండల పరిశీలకులు దండు కర్ణాకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మహేశ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ముఖ్య ఉద్దేశాలు

- గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని వ్యవస్థాబద్ధంగా, పారదర్శకంగా బలోపేతం చేయడం.
- పునాదులు గట్టిగా ఉండాలంటే గ్రామ కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించడం.
- రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం; 'జగన్ 2.0'లో



కార్యకర్తలకు ప్రాధాన్యత.

- కూటమి ప్రభుత్వ పథకాలపై ప్రజల వ్యతిరేకతను గమనించి, వైసిపి హయాంలో ఇంటింటికీ చేరిన సంక్షేమ పథకాలు (నేరుగా నగదు లబ్ధి) ప్రజలకు వివరించడం.

కొత్త నియామకాలు

కొత్తపల్లి గ్రామ కమిటీలో లిగ్రామ కన్వీనర్‌గా ఎం. రేఖ (కొత్తపల్లి మహేశ్ బాబు సతీమణి)ని ఎన్నుకున్నారు. ఇతర కార్యకర్తలు: వాసు,



శ్రీరాములు, నాగార్జున, ఏ. భువనేశ్వరి, విజయలక్ష్మి, మీ. వెంకటేష్ నాయుడు, రఘునాథ నాయుడు, ఆర్. రమణ, ఎం. శివ సందీప్, దొండువారిపల్లి వేణు,బండకాడపల్లిసాయి కుమార్, పి. శ్రీనివాసులు, శాంతిపురం రమేష్, సంధ్య, కమలాకర్ బాబు, బుజ్జి, దీపిక, వి. శ్రీనివాసులు, ఈ. భాస్కర, గోపీనాథ్,ఎం. కృష్ణమూర్తి, స్వర్ణ, ఎం. వేణుగోపాల్. ఈ సమావేశం పార్టీ పటిష్టతకు శ్రీకారం చేసినట్లు నేతలు తెలిపారు.

## భజన గురువులకు 10 వేల గౌరవవేతనము ఇవ్వాలి

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 28:

కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రం లోనీ శ్రీ కోదండరాజస్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం తిరుపతిలోని శ్రీ అన్నమయ్య కళాక్షేత్ర పీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ విజయాశంకర స్వామి వారి ఆదేశం మేరకు కడప జిల్లా లోని ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం ఆవరణంలో భజన గురువులతో సమావేశం జరిగింది. ఈ సమావేశం అన్నమయ్య కళాక్షేత్రం కడప జిల్లా అధ్యక్షులు సాంబయ్య, గౌరవాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో , అన్నమయ్య కళాక్షేత్రం రాయలసీమ అధ్యక్షులు తుమ్మల హరినాథ్ పాల్గొని మాట్లాడుతూ పరమ భక్తుడైన శ్రీ తాళ్ళపాక అన్నమయ్య నడయాడిన ప్రాంతము అయిన రాయలసీమలో స్వామివారిపై 32 వేల సంకీర్తనలను రచించి పాడిన ఘనత ఆయనకు దక్కింది అని స్వామివారిని సాక్షాత్తు



చూసిన దర్శనం భాగ్యం ఆయనకు దక్కిందన్నారు. తిరుమల లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో తిరుమల లో అన్నమయ్య గృహాన్ని గతంలో నిర్మించడం జరిగింది. దానిని కూల్చివేయడం జరిగింది అని ఆ గృహాన్ని వెంటనే ప్రభుత్వం తిరుమలలో టిటిడి దేవస్థానం వారు పునర్నిర్మించాలని అన్నారు.

ప్రతికళాకారుడికి,భజనగురువులకుపీఠాధిపతులకు, అర్చకులకు, సాధువులకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ప్రభుత్వం అందించాలని, ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది. గ్రామాలలో భజనలు, సామూహిక హారతులు ప్రతి కళాకారుడు భజన లో పాల్గొనాలన్నారు.అదేవిధంగా కర్ణాటక, తెలంగాణ,తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో అన్నమయ్య కళాక్షేత్రం సభ్యులుగా నియోజకవర్గ మండల స్థాయి జిల్లాస్థాయి, మండల ప్రాంతాలవారీగా అధ్యక్ష, కార్యదర్శులను ఈ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. అన్నమయ్య కళాక్షేత్రం పీఠం ముందుకు సాగాలన్న ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహీంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, భజన బృంద సభ్యులు, కడప జిల్లా, నెల్లూరు జిల్లా, అన్నమయ్య జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు: ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 28, జనసముద్రం న్యూస్ :

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ బుధవారం తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజలు, ఉద్యోగ సంఘాల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 47 వినతిపత్రాలను అందుకున్న ఆయన, వాటిపై తక్షణమే విచారణ జరిపి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వెల్ఫేర్ ఆఫీసర్లు, కుక్, అటెండర్ పోస్టులను నింపాలని, ప్రైవేట్ భవనాల్లో ఉన్న 600 ఎస్సీ హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలను పెంచాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి. కొత్త జిల్లాల్లో అంబేద్కర్ భవనాల నిర్మాణం, రాజమహేంద్రవరంలో ఏపీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన ఫిర్యాదులు కాగా, ఉపాధి కోరుతూ వచ్చిన కల్లి సుబ్బాయమ్మ అనే విభిన్న ప్రతిభావంతురాలి వద్దకు చైర్మన్ స్వయంగా వెళ్లి వినతిపత్రం స్వీకరించడం అందరినీ ఆకట్టుకుంది. అలాగే భూ పట్టాలు, కారుణ్య నియామకాలు, పన్ను సమస్యలపై అందిన వ్యక్తిగత అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఎస్.



కల్లి సుబ్బాయమ్మ ఫిర్యాదును స్వయంగా స్వీకరిస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్

చిన్న రాముడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఫయాజుద్దీన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖజానాకు రెవెన్యూను అందించే శాఖలు రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి:జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 28 :-

జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖ, రవాణా శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా అధిగమించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయం సృష్టించే శాఖల్లో వనరుల సమర్థ వినియోగం,



క్షేత్రస్థాయి పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని పెంచడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రతినెల దీనిపై సమీక్ష సమావేశం సంబంధిత శాఖలతో జరుగుతుందని తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## రూ.87.45 లక్షలతో బాలుర పరిశీలన వసతి గృహానికి శంకుస్థాపన

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 28, జనసముద్రం :**

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో రూ.87.45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ బాలుర పరిశీలన వసతి గృహానికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం శంకుస్థాపన చేశారు.



**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**
నేరప్రవృత్తి కలిగిన బాలల్లో మార్పు తెచ్చేందుకు, వారికి కౌన్సిలింగ్ మరియు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని పేర్కొన్నారు.
ఆరు నెలల్లోగా ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
అలాగే ఏపీని మాదకద్రవ్యాలు, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రోడ్లు, భవనాలు, జలజీవన్ మిషన్ పనులను ప్రస్తుతం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే పుష్కరాలను కుంభమేళా తరహాలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. త్వరితగతిన స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నున్న సబ్ రిజిస్టర్ కు పత్రిక క్యాలెండర్లు అందజేత
### బాపట్ల బ్రదర్స్ నీ అభినందించిన సబ్ రిజిస్టర్ సీతారామాంజనేయులు

**విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్**

నున్న సబ్ రిజిస్టర్ సిహెచ్ సీతారామాంజనేయులు కి 2026 నూతన సంవత్సర పత్రికా క్యాలెండర్లను అందజేయడం జరిగింది.



ఈ సందర్భంగా గుడివాడ టైమ్స్ మరియు టైమ్స్ పవర్ ఎడిటర్లు బాపట్ల బ్రదర్స్ కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
సమాజంలో పత్రికలు పోషించే పాత్ర కీలకమని, నిరంతరం ప్రజలకు సమాచారాన్ని అందిస్తున్న పత్రికా యాజమాన్యాలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గుడివాడ టైమ్స్ బాపట్ల సుధీర్, టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్ కుమార్, పెన్ షాట్ జిల్లా ఇన్చార్జి రేమల్లి రాజేష్, జనసముద్రం సుబ్రహ్మణ్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా వారాహి దేవి పీఠం వార్షికోత్సవం: ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాస్



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 28, జనసముద్రం న్యూస్ :**

రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వారాహి దేవి పీఠం ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు బుధవారంతో అత్యంత వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు (జనవరి 26 నుండి 28 వరకు) జరిగిన ఈ వేడుకల్లో శ్రీ సుదర్శన యజ్ఞం, హోమాలు, ప్రత్యేక అభిషేకాలు మరియు మహా మంగళహారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం కంబాల శ్రీనివాస్ ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోరుకొండ దేవాలయానికి రూ. 25 లక్షలు, మహిళా సాధికారతకు రూ. 2 లక్షలు, మరియు మూడు నియోజకవర్గాల్లోని 250 పేద కుటుంబాలకు నెలకు 10-20 కేజీల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బాధిత విద్యార్థికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సీతానగరంలో ముగిసిన బాబు జగజీవన్ రామ్ వాలీబాల్ టోర్నమెంట్

**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, జనవరి 28, జనసముద్రం న్యూస్ :**

గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు సీతానగరంలో నిర్వహించిన బాబు జగజీవన్ రామ్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది.
ఈ కార్యక్రమానికి సిపిఐ ఎమ్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ముఖ్య అతిథిగా, సీతానగరం ఎస్ఐ ప్రత్యేక అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పలివెల వీరబాబు కొనియాడారు. రెండో బహుమతి గెలుచుకున్న జట్టుకు పదివేల రూపాయల నగదు



మరియు కప్‌ను వీరబాబు చేతుల మీదుగా అందజేశారు. యువతలో ఐక్యతను, ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగానిర్వహించినట్లునిర్వాహకులుతెలిపారు.

## భూక్యా రాములు (2) లీటర్లు నాటు సారాయి




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి28**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ఎక్సైజ్ఎన్ఫోర్స్మెంట్ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , డీపీవు ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా భూక్యా రాములు (2) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని హీరో ప్లేజర్ ప్లస్ మోటార్ సైకిల్ పై సారాయిను రవాణా చేయుచుండగా వాహనమును అదుపులోకి తీసుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది!
అలాగే కామవరపుకోట మండలంలో ముగ్గురు పాత నాటు సారాయి నిందితులను మండల తహసీల్దార్ వారు ఎదుట హాజరు పరచగా , మండల మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ బాండ్ విధించారు!
ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , ఎస్ ఐ. జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

## కొత్త శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకున్న కీ"శే" సంగినేడి ధనుంజయ రావు సేవా ట్రస్ట్
### నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 3వేల రూపాయల నగదు అందజేసిన సంగినేని బాలకృష్ణ

**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 28:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లి దేవస్థానంలో గుత్తికొండ గ్రామానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు కొత్త శ్రీనివాసరావు కుటుంబానికి అనారోగ్యంతో ఇబ్బందులను తెలియపరచగా, వారికి సహాయం చేయాలని ముందుకు వచ్చిన కీర్తిశేషులు సంగినేడి ధనుంజయరావు సేవా ట్రస్ట్ కన్వీనర్ సంగినేడి బాలకృష్ణ నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 3వేల రూపాయలు నగదును ట్రస్ట్ సభ్యులచే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, విశ్వహిందూ పరిషత్ నాయకులు గణితి అమరయ్య, టిడిపి పట్టణ నాయకులు పలిశెట్టి కొండ (ఆపరేటర్), తోట నరసింహారావు (అబ్బాయి), పలిశెట్టి శీను, బొమ్మిన శ్రీనివాసరావు (పెద్దకాపు), పలిశెట్టి హనుమంతరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముళ్ళపాటి కొండ, శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఇది మంచి ప్రభుత్వమా.. మద్యం ప్రభుత్వమా....?

**జనవరి 28, జనసముద్రం ,నాయక్ )**

రాజుపాలెం ) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ బతుకులు మారుతాయని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని నమ్మి సంక్షేమ పథకాలను సైతం పక్కనపెట్టి కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. మధ్యం పాలసీ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ,కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని,ఎవరైనా బెల్ట్ షాపులు పెడితే వారి బెల్ట్ తీస్తామని స్ట్రాంగ్ మాస్ వార్నింగ్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన అదికారులు మాత్రం ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారనటంలో ఎటువంటి సందేహమూ లేదు. రాజుపాలెం మండలంల పరిధిలోని ప్రతి గ్రామంలో ఓ నాయకుడు కేబీ పేరుతో మండలంలో బెల్ట్ దందా సాగిస్తున్నాడు. మారుమూల గ్రామంలో మంచినీరు





దొరుకుతుందో లేదో కానీ బెల్ట్ పేరుతో మద్యం దొరుకుతుందని మహిళల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఊహ తెలిసినప్పటి నుండి మా ఊరిలో బెల్ట్ పేరుతో మద్యం అమ్మిన దాఖలాలు లేవని గ్రామస్తులు చెబుతున్నారు. కేబి అంటే కూటమి బెల్ట్ అన్ని బహిరంగంగా ప్రజల ఆరోపిస్తున్నారు. పార్టీ పేరును బస్తు పట్టిస్తూ బెల్ట్ దందాను కొనసాగిస్తున్నాడని కేబి అంటే కూటమి బెల్ట్ కాదు కాసుల ఎం అంటూ మందుబాబులు హేళన చేస్తున్నారు. ఏదేమైనా ఓ నాయకుడు చేసే తప్పుకు అటు పార్టీ పేరు ఇటు శాసనసభ్యుడు పేరు బస్తు పట్టి పోతుందని ఆ పార్టీ కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు

## ఎలక్షన్ లో కష్టపడిన వారే నేడు పదవులు దక్కించుకున్నారు
### - బిజెపి నియోజకవర్గ నాయకుడు నీరుకొండ

**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, జనవరి 28, జనసముద్రం న్యూస్ :**

2024 లో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున కూటమి గెలుపునకు రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ఎంతో కష్టపడి గెలుపుకు సహకరించారని రాజానగరం నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకుడు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. వెదుళ్ళపల్లి గ్రామం ఆయన నివాసం వద్ద పార్టీ కోసం సేవలు అందించిన గూడపాటి జయరాం మరియు పెరుగు శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా బిజెపివర్కింగ్‌కమిటీ నెంబర్లుగా నియమించబడ్డారని, పాలడుగుల శ్రీవిద్య తూర్పుగోదావరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా,మట్టాడి వెంకటరమణ రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీగా,దాసరి సుబ్బారావు జిల్లా ఓబీసీ మీడియా సెల్ నాయకుడిగా,పి ఆషీష్ జిల్లా సోషల్ మీడియా మెంబర్ గా ఉన్నత స్థాయి నాయకుల ఆదేశాల మేరకు నిమతులయ్యారని వీరన్న చౌదరి విలేకరులకు తెలియజేశారు.
ఈనేపథ్యంలోనే నూతనంగా పదవులు దక్కించుకున్న వారిని సాలువాలతో పూలమాలలతో ఘనంగా



సత్కరించారు. ఈ సందర్భంగా వీరన్న చౌదరి మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్రంలోనే కాకుండా రాజానగరం నియోజకవర్గంలో బలమైన కేడర్ గా నిలబడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరొక 15 ఏళ్ల పాటు బిజెపి పార్టీ కేంద్రంలో అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు. రాజానగరం నియోజకవర్గ బిజెపి నాయకులకు కార్యకర్తలకు కేంద్ర కమిటీ నాయకులు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బిజెపి పార్టీ బలోపేతానికిఅలుపెరుగనిప్రోత్సాహాన్నిఅందిస్తున్నారని తెలిపారు.
సీతానగరం మండలంలో ఉత్సాహంగా పనిచేస్తున్న వారికి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రత్యేక స్థానం దక్కుతుందని గుర్తు చేశారు. ఇప్పటికే రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి నాయకులు సభ్యత్వాల విషయంలో ఒక అడుగు ముందే ఉన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బిజెపి పార్టీ స్త్రీలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిందని అన్నారు. గెలుపు కోసం పని చేసిన వారికి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతి జిల్లాలో బిజెపి పార్టీకి 10% పదవులు దక్కుతాయని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం దేశ ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ రేషన్ బియ్యం,గోకులంలో షెడ్లు,జల్ జీవన్ మిషన్ పనికి ఆహార పథకం,పెన్షన్లు,రైతులకు అందించే యూరియాలో రాయితీ వంటి ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి,మండల జనరల్ సెక్రటరీ నాళం లక్ష్మణరావు,మండల ఉపాధ్యక్షురాలు కోట కృష్ణకుమారి,మహిళా కార్యదర్శి కెలక్ష్మి,సాంబేలపుబాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## యల్.బిఆర్.సి.ఈ ఈ.సి.ఈ విభాగం లో "ఏ ఐ అగ్మెంటేడ్ వి ఎల్ ఎస్ ఐ/ఎస్ ఓ సి డిజైన్/ అనే అంశం పై అవగాహనా సదస్సు.

**మైలవరం జనవరి 28: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోనిస్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏ ఐ సి టి ఈ డిస్టెన్ గ్రేసెడ్ ప్రొఫెషనల్స్ స్కీం కింద , ఈ.సి.ఈ విభాగం వారి ఆధ్వర్యంలో "ఏ ఐ మాట్లది అడ్మిటెడ్ బి ఎల్ ఎస్ఐ/ఎస్ ఓ సి డిజైన్ అనే అంశం పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి డా.వీణా ఎస్. చక్రవర్తి , డైరెక్టర్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ రీసెర్చ్, లీడ్ ఎస్ ఓ సి టెక్నాలజీస్ బెంగళూరు వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చిప్ డిజైనింగ్ లో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏ ఐ మూలంగా ఉద్యోగావకాశాలు దెబ్బ తింటున్నాయనడం సరికాదన్నారు




మరియు ప్రస్తుత సమాజంలో వి ఎల్ ఎస్ ఐ చిప్ డిజైన్ ఉద్యోగ అవకాశాలకు ఎక్కువ డిమాండ్ ఉందని దీనికి నైపుణ్యం ఉన్న ఇంజనీర్లు అవసరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ కోర్ ఇంజనీరింగ్ లో విద్యార్థులు అవకాశాలు అందిపుచ్చుకోవడానికి ఏఐ చాలా అవసరమన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల



ఈ.సి.ఈ విభాగాధిపతి డా. జి. శ్రీనివాసులు అధ్యాపక సిబ్బంది, తృతీయ సంవత్సరం విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా డా.జి.యల్.యన్ .మూర్తి , కో కోఆర్డినేటర్ .ఎమ్ .వి.యల్.భవాని వ్యవహరించారు

## పశువుల ఆరోగ్యం - పాడి రైతు సౌభాగ్యం! : దొండపాటి విజయ్ కుమార్

**మైలవరం జనవరి 28: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్జిల్లామైలవరంమండలం, కీర్తిరాయునిగూడెం గ్రామంలో రాష్ట్రవ్యాప్త "ఉచిత పశు ఆరోగ్య శిబిరాల" (పశు ఆరోగ్య సేవలు - మన గ్రామంలోనే) కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ స్థానిక నాయకులు, పాడి రైతులతో కలిసి ఘనంగా ప్రారంభించడం జరిగింది.
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న పశు పోషకుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కుదేలైన పశుసంవర్ధక రంగానికి మళ్లీ కూటమి ప్రభుత్వం పూర్వవైభవం తీసుకువస్తుందని తెలియజేశారు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 31వరకు జన్మభూమి స్ఫూర్తితో ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు జరుగుతున్నాయని



తెలిపారు.
రూ.52 కోట్లతో 50% రాయితీపై పశుదాణా, రూ.28.32 కోట్లతో 75% రాయితీపై పశుగ్రాస విత్తనాల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నారని వివరించారు.
పశువుల అకస్మిక మరణం సంభవిస్తే రైతు నష్టపోకుండా 85% రాయితీతో పశుబీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు
గ్రుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో , గొర్రెలు-మేకల సంఖ్యలో 2వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలవడం గర్వకారణమన్నారు
శాస్త్రీయ పద్ధతుల్లో పశుపోషణ చేస్తూ, ఉత్పాదకత పెంచి ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట మాధవరావు, వ తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు వెంకటేశ్వరరావు, గాలి రాంబాబు, దొండపాటి రాంబాబు, యువరాజ్, నాగులపాటి సత్యనారాయణ, కొణతం రామకృష్ణ, నాగరాజు, కందుల ఉమామహేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్ డా. దివ్య, వెటర్నరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కీ"శే" కజ్జం గురవయ్య జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం
### శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

**జనసముద్రంన్యూస్,పల్నాడుజిల్లా,కారంపూడి,జనవరి 28:**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల కజ్జం సీతారావమ్మ కుమారులు కజ్జం ఆంజనేయులు ధర్మపత్ని రామలక్ష్మి, కజ్జం చిన్న ఆంజనేయులు ధర్మపత్ని అరుణ, కజ్జం హనుమంతరావు ధర్మపత్ని రాధిక, అల్లుడు కూతురుబొగ్గవరపుహరిబాబు,ధర్మపత్నిఅంజనీకుమారి వారి కుటుంబ సభ్యులు సహకారంతో 300 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.
ఈనారాయణ సేవా కార్యక్రమంలో కజ్జం నాగభూషణం ధర్మపత్ని కోటమ్మ, శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, బచ్చు నాగమణి, వెలుగూరి అరుణ, భవనారి అనంతలక్ష్మి,సూరే ధనలక్ష్మి, ఊటుకూరి వాణి, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.





# టిడిపిలో చేరిన రాయచోటి వైసీపీ 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కొలిమి హారూన్ భాషా

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక.

**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 28**





విజయవాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన,క్రీడాశాఖలమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రాయచోటి 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కొలిమి హారూన్ భాషా,కొలిమి ఇనాయత్ భాషా, ఖాతీబ్ సోహరాబ్ (సర ఇండస్ట్రీస్), మొగల్ ఫైజాన్, మహమ్మద్ ఆడమ్, అలీ నవాజ్, గణి, నోరుల్లహ్ పలువురు ముఖ్య వైసీపీ నేతలు మంత్రి మండిపల్లి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ వైఫల్య పాలనతో విసిగిపోయిన ప్రజలు, నాయకులు ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తుకు హామీ ఇచ్చే పార్టీగా తెలుగుదేశం పార్టీనే విశ్వసిస్తున్నారని మంత్రితో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశ్వాసం, నమ్మకాన్ని పెంచాయని తెలిపారు.

ఇలాంటి చేరికలు రాబోయే రోజుల్లో మరింత పెరుగుతాయని, టీడీపీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాయచోటి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ, ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా నిలిచి, వారిసమస్యలనుతనవిగాభావించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి త్యాగం, కృషి పట్ల గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసంతో ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# నూతన బార్లకు నోటిఫికేషన్

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.28.**






కృష్ణాజిల్లాలో మిగిలిపోయిన 11 బార్లకు నేడు అనగా 28-1-2026 వ తారీఖున గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం అయినది. మచిలీపట్నం కార్పొరేషన్ లో (4) బార్లు, పెడన మున్సిపాలిటీలో (1) బారు, మంగినపూడిలో (1) బారు, గుడివాడ మున్సిపాలిటీలో (5) బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడమైనది. దీనికి సంబంధించి అప్లికేషన్లు ఆన్లైన్ లోగాని, స్వయంగా జిల్లా ప్రొహిబిషన్ మరియు మరియు ఎక్సైజ్ అధికారి మచిలీపట్నం కార్యాలయంలో గాని, హైబ్రిడ్ మోడ్ లో గాని వేసుకోవచ్చును. ప్రతి అప్లికేషన్ తో పాటు 5,00,000/- అప్లికేషన్ రుసుము మరియు 10,000/- ప్రాసెసింగ్ ఫీజు కట్టవలెను. అప్లికేషన్ ను సమర్పించవలసిన చివరి తేదీ ఫిబ్రవరి 4 వతారీకు సాయంత్రం 6 గంటల వరకు ఫిబ్రవరి 5వ తారీఖు ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల పీజీ ఆర్ఎస్ గ్రీవెన్స్ హాలు నందు లాటరీ తీయబడును. లాటరీలో బారు వచ్చినవారు వెంటనే 1/6" లైసెన్స్ ఫీజు కట్టవలెను. ఆన్లైన్ లో అప్లికేషన్లు సమర్పించాల్సిన వారు https://oc.hpfspro-ject.com వెబ్సైట్లో అప్లికేషన్ సమర్పించవలెను. ప్రతి బారు కేటాయింపునకు కనీసం 4 అప్లికేషన్లు రావలెను. అప్పుడే లాటరీ తీయబడును. లైసెన్స్ ఫీజు మరియు ఇతర వివరములు కొరకు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సెల్ నెంబర్: 9963604239 అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సెల్ నెంబర్. 8466981837 కు ఫోన్ చేయవలెను.

# రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన పవన్ కుమార్

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 28 ద్వారకాతిరుమల.**



నెల్లూరులోని సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర సీనియర్ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం రాజా పంగిడిగూడెం గ్రామానికి చెందిన కాస్సే పవన్ కుమార్ మంచి ప్రదర్శన కనబరిచారు.

ఈ పోటీల్లో పవన్ కుమార్ ఒక స్వర్ణ పతకం, రెండు రజత పతకాలు సాధించారు. ఈ విజయాల ఆధారంగా ఆయన ఫిబ్రవరిలో ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్లో జరగనున్న సీనియర్ జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.

శారీరక అవరోధాలను అధిగమిస్తూ నిరంతర శ్రమతో ఈ స్థాయికి చేరుకున్న పవన్, గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

తన విజయానికి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. ముఖ్యంగా తన జీవితంలో మోటివేషన్‌గా నిలిచిన మాతృమామయ్య డిపల్లి అనిల్ కుమార్ (భారత సైన్యం) ఇచ్చిన ప్రోత్సాహం తనకు బలమని పేర్కొన్నారు.

రాబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా మంచి ఫలితాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో శిక్షణ కొనసాగిస్తున్నట్లు పవన్ తెలిపారు.

# హెల్మెట్ లేని ప్రయాణం చటారీత్యా నేరం.






**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 28**

అన్నమయ్యజిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో బుధవారం నాడు 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల భాగంగా రహదారి భద్రత ప్రచారం అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయచోటి పరిధి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె. అనిల్ కుమార్ విశిష్ట అతిథిగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.అజయ్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం విలువైనదని కావున ద్విచక్ర వాహనం పై పరిమిత సంఖ్యలో ప్రయాణిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ప్రయాణ సమయంలో సెల్ ఫోన్లో సంభాషించకుండా వాహనాలను నడపాలని సూచించారు. మద్యం మరియు డ్రగ్స్ సేవించి వాహనాలను అధిక వేగంతో నడపరాదని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలను ప్రయాణిస్తున్నప్పుడు రహదారి భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులను సరైన సమయంలో బాధితులను ఆసుపత్రికి చేర్చాలని, దీనివలన సాక్షులకు ఎటువంటి ఇబ్బంది ఉండనట్లుగా చట్టంలో మార్పులు చేశారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ రూల్స్ ను పాటించి క్షేమంగా గమ్యస్థానాలను చేరాలని అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో యువత అధికంగా ద్విచక్ర వాహనాల ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం మరియు పాక్షిక లేక పూర్తిగా అంగవైకల్యం పొంది తల్లిదండ్రులకు ఆర్థిక మరియు మానసిక ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని హితవు చెప్పారు.

ఈ సందర్భంగా అతిథులను కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో , రాయచోటి పట్టణ ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, కళాశాల విభాగాధిపతులు డాక్టర్ ఎ. ఇంతియాజ్, డాక్టర్ ఎన్. నాగేంద్ర, డాక్టర్ ఏ. నరేష్ ,పి.సుభాన్, పి శ్రావణ్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ పృథ్వీ కుమార్, అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

www.janasamudram.com
www.epaper.janasamudram.com

సంప్రదించండి..9494184136

# సర్వేకి నోచుకోని ఎస్సీ హిందూ- స్మశాన వాటిక.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జనవరి 28**




ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం, ద్వారకాతిరుమల గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్క్ ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీ హిందూస్మశాన వాటికను, ఎస్సీ కాలనీ వారు తమ పూర్వీకుల కాలం నుండి హిందూ స్మశాన భూమిగా వారు ఉపయోగించుకోవడం జరుగుతుంది, కొంతమంది ఈ హిందూ స్మశాన భూమి చుట్టూ ఉన్న సరిహద్దుదారులు ఈ భూమిని ఆక్రమించుకోవడం జరిగింది అని ద్వారకాతిరుమల మండల రెవెన్యూ అధికారికి మరియు ఏలూరు జిల్లా కలెక్టర్ వారికి పలుమార్లు సరిహద్దుదారులు హిందూ స్మశాన వాటిక భూమిని ఆక్రమించుకుంటున్నారని సరిహద్దులను సర్వే చేసి సర్వే రాళ్లు పాతి ఇప్పించమని ద్వారకాతిరుమలకు చెందిన ఎస్సీ కాలనీ వారు ఫిర్యాదు చేయడం జరిగింది, ఏలూరు జిల్లా కలెక్టర్ వారికి పి జి ఆర్ ఎస్ లో కూడా ఫిర్యాదు చేయడం ద్వారా ఏలూరు జిల్లా కలెక్టర్ వారు ద్వారకాతిరుమల గ్రామ ఎస్సీ కాలనీ వారికి సర్వేనెంబర్ 128/1లో ఉన్న భూమిని (1.08 సెంట్లు) హిందూ స్మశాన స్థలాన్ని సర్వే చేసి సరిహద్దులు ప్రకారం భూమిని అందించమని ఏలూరు జిల్లా కలెక్టర్ వారు దిగువ అధికారులను కోరడం జరిగింది, ఒక జిల్లాకే ఉన్నతాధికారిగా పని చేస్తున్న జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను కూడా ద్వారకాతిరుమల మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా ద్వారకాతిరుమల గ్రామ ఎస్సీ కాలనీ వారికి సర్వే చేసి ఎందుకు ఆ భూమిని ఇప్పించలేకపోతున్నారో అని ద్వారకా తిరుమల గ్రామ ఎస్సీ కాలనీ వారు తెలియటలేదని వాపోతున్నారు.

# ఇసుక క్వారీ నిర్వాహకుడిపై హత్యాయత్నం : కేసు నమోదు




**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, జనవరి 28, జనసముద్రం న్యూస్:**

ప్రక్కిలంక ఇసుక ర్యాంపు బాధ్యతలు చూస్తున్న బర్ల బాబురావుపై అగ్రకులాలకు చెందిన కొందరు వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి రామ్ కుమార్ తెలిపారు. బాధితుడి కథనం ప్రకారం.. గత ఆదివారం (జనవరి 25) ఇసుక లారీలు వెళ్లే దారిని అడ్డుకోవడాన్ని నిలదీసినందుకు, అదే రోజు రాత్రి రఘుదేవపురం స్మశానం వద్ద సుమారు 20 మంది వ్యక్తులు ఫార్చ్యూనర్ కారు, బైకులతో బాబురావును అడ్డుకున్నారు.

మారణాయుధాలతో దాడికి యత్నిస్తూ, కులం పేరుతో దూషిస్తూఅర్ధరాత్రివరకు అతడిని అక్కడే నిర్బంధించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాబురావును క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని, దాడికి యత్నించిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాధితుడు సీతానగరం పోలీసులను కోరారు.

ఈ ఘటనపై ఎస్.ఐ. డి.రామ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పీలేరులో బార్ ఏర్పాటు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 జనవరి:**




అన్నమయ్య జిల్లా పీలేరులో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చినటువంటి నోటిఫికేషన్ లో మిగిలినటువంటి బార్ నకు సంబంధించి బుధవారం అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ అధికారి గజిట్ నోటిఫికేషన్ జారీ చేసి ఉన్నారు. బార్ యొక్క లైసెన్స్ కాల పరిమితి ఆగస్టు నెల 31,2028 వరకు ఉంటుంది, సదరు బార్ నకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి నెల నాలుగో తేదీ సాయంత్రం 6:00 గంటలు, ఆ సమయంలోపల అప్లై చేయదలచిన వారు ఐదు లక్షల పదివేల రూపాయలు, ఐదు లక్షలు అప్లికేషన్ ఫీజు మరియు 10000 ప్రాసెసింగ్ ఫీజు నాన్ రిఫండబుల్ అమౌంట్ గా చెల్లించి దరఖాస్తును ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లేదా హైబ్రిడ్ మోడల్ ద్వారా అప్లై చేసుకొనవచ్చును.లక్కీ డ్రాను ఫిబ్రవరి నెల 5వ తారీఖున జిల్లా కేంద్రం మదనపల్లిలో కలెక్టర్ ఆఫీస్ నందు ఉదయం 8 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన వివరములు కొరకు పీలేరు ఎక్సైజ్ కార్యాలయం తగిన వివరాలకు సంప్రదించాలని పీలేరు ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి మీడియా కు తెలిపారు.

# జాతీయ రహదారులపై భద్రతా తనిఖీ: బ్లాక్ స్పాట్ల వద్ద లైటింగ్ మెరుగుదలకు చర్యలు




**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 28, జనసముద్రం న్యూస్ :**

జాతీయ రహదారులు NH`16, NH`216A లపై రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా పోలీస్ మరియు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు సంయుక్త క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. బుధవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వై. మేఘస్వరూ ఆధ్వర్యంలో ఈ తనిఖీ చేపట్టారు. కలవచెర్ల జంక్షన్, GSL, GIET కాలేజీలు, మోరంపూడి, దివాన్‌చెరువు వంటి కీలక బ్లాక్ స్పాట్ల వద్ద భద్రతా ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. ఇప్పటికే ప్రధాన కూడళ్లలో సైన్‌బోర్డులు, మార్కింగ్, రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేసినట్లు NHAI ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సోలార్ లైటింగ్, ఇతర ప్రాంతాల్లో హైవే లైటింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు బిడ్డింగ్ దశలో ఉన్నాయని వెల్లడించారు. గామన్ బ్రిడ్జి వై-జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారంగా ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభమైనట్లు అధికారులు పేర్కొన్నారు. మోరంపూడి వద్ద లైటింగ్‌ను త్వరలోనే పునరుద్ధరిస్తామని, డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, NHAI పీడీ కృష్ణమూర్తి, డీఎస్పీ శ్రీకాంత్, ట్రాఫిక్ సీఐ నబీ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై న్యాయ అవగాహన సదస్సు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 28, జనసముద్రం న్యూస్ :**




బాల్యవివాహాలవల్లపిల్లలభవిష్యత్తుచిన్నాభిన్నమవుతుందని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం బొమ్మూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'నల్సా స్నేహపూర్వక చట్టపరమైన సేవల పథకం-2024'లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో, బాల కార్మిక నిర్మూలన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,ఆపదలో ఉన్న పిల్లలు, మహిళలకు జిల్లా న్యాయ సేవా సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ టీ. శ్రీదేవి, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం రూ.2.24 కోట్లు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 28 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను బుధవారం తెరిచి లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ. 2,24,23,765/ -బంగారం174 గ్రాములు, వెండి 0.594 గ్రాములు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 500 ( 5 నోట్లు) , రూ. 2000 (10 నోటు) నోట్లతో పాటు 22 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో యర్రం శెట్టి .భద్రాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు,సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం,జనవరి 29,2026

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అద్భుత అన్నదానం

**రైల్వే కోడూరు ,జన సముద్రం న్యూస్ జనవరి 28**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలంపెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 28.01.2026 అద్భుత అన్నదానం జరిపించి మానవత్వం చాటుకున్నారు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం శాశ్వత నిత్య అన్నదానం లో ఒక భాగమై నాలుగు సంవత్సరాలుగా శాశ్వత నిత్య అన్నదానంలో ఒక భాగమై కొనసాగిస్తున్న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రత్యేక అద్భుత అన్నదానం జరిపించారు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో శాశ్వత నిత్య అన్నదాతలు గా మొదటి పేరు లిఖించబడ్డారని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ చైర్మన్




సుబ్రహ్మణ్యం స్వామి వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ భగవద్గీత బోధకులు చల్లా .విజయ భారతి రెడ్డి, వృద్ధుల ఆరోగ్య ప్రత్యేక పరిశీలన పరీక్ష ఆరోగ్య పరిశీలకులు ప్రభుత్వ విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా. లక్ష్మీకర్ రెడ్డి ప్రత్యేక సమావేశంలో పత్రికారంగానికి తెలిపారు

జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నదానం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశ్రమ బృందం తెలిపారు ఆశ్రమంలో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు

సమాజ సేవలో కొనసాగాలను కున్న ప్రతి ఒక్కరు పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు మరియు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి వారం రోజులు ముందుగా నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా తెలిపారు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు 9703105755,7382868619,9030068619, 8501005384,9440883354.

# విద్యార్థులకు నైతిక విలువలపైన మానవతా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి ,జనసముద్రం న్యూస్ జనవరి 28**

లక్కిరెడ్డి పల్లెలోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో నైతిక విలువల పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొలిమి పక్కిరయ్య మాట్లాడుతూ మానవ సమాజం అంటే ఏమిటో తెలుసుకొని, సమాజంలోని ప్రతి ఒక్కరూ సంతోషకరమైనటువంటిజీవితాన్నికొనసాగించేటందుకు విలువ లతో కూడిన ప్రవర్తనతో ముందుకు సాగి శాంతియుత జీవనానికి మార్గం సుగమం చేయాలని వివరించారు. విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణ కలిగి ఉండి, సత్ప్రవర్తనతో విద్యనభ్యసించి పరీక్షలకు హాజరు కావాలన్నారు.

చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెద్దలు చెప్పిన మాటలను తూచా తప్పకుండా పాటించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని



తెలియజేశారు.

మానవతా సంస్థ ఉన్నతమైన ఆశయాలు కలిగినదని, ఆ సంస్థ చేసే సేవలకు అందరూ సహకారాన్ని అందించాలన్నారు. మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులుమరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.

మొదటి బహుమతి – నందిని రూ.1000/-

రెండవ బహుమతి – ఫరీదా రూ.500/-

మూడవ బహుమతి – బిందు శ్రీ రూ.300/-



చివరగా కన్వీనర్ శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మాటలు తప్పకుండా పాటించి మంచి మార్గంలో పయనించాలని తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడు పకీరయ్య కన్వీనర్ శివయ్య, బాలికల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు

# యాదవ మహాసభ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా కొలుసు మోహన్ యాదవ్

**విజయవాడ, జనసముద్రం ప్రతినిధి జనవరి 28**

అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో కీలక నియామకం జరిగింది. సంస్థ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ ( పి ఏ సి) చైర్మన్‌గా విజయవాడకు చెందిన ప్రముఖ నాయకుడు కొలుసు మోహన్ యాదవ్ నియమితులయ్యారు.

ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణరావు యాదవ్, మోహన్ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేసి బాధ్యతలు అప్పగించారు.

**రాజకీయ చైతన్యం:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న




యాదవులను రాజకీయంగా చైతన్యపరచడానికి, సామాజిక హక్కుల కోసం పోరాడటానికి మోహన్ యాదవ్ అనుభవం దోహదపడుతుందని చింకా నారాయణరావు పేర్కొన్నారు.

**దిశానిర్దేశం:** రాబోయే రోజుల్లో యాదవ సామాజిక వర్గం రాజకీయంగా ఎదిగేందుకు ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వెల్లడించారు.

**కృతజ్ఞతలు:** తనపై నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు మోహన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల ఐక్యత కోసం, రాజకీయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొని మోహన్ యాదవ్‌ను సన్మానించారు.

చింకా నారాయణరావు యాదవ్ రాష్ట్ర అధ్యక్షుడు, అఖిల భారత యాదవ మహాసభ, ఆంధ్రప్రదేశ్.

# సీఎం సహాయనిధి పేదలకు భరోసా.

- పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని
- రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ అన్నారు.

**జనసముద్రం ప్రతినిధి జనవరి 28**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక కృషితో, అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి, ద్వారక తిరుమల మండలం ద్వారక తిరుమల గ్రామానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ముగ్గురికి మొత్తం రూ. 1,14,431 రూపాయి చెక్కులను బుధవారం పంపిణీ చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్,ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, లంక సత్యనారాయణ నివాసం నందు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు .ఆపదలో ఉన్నారని తెలిస్తే వారికి నేనున్నానంటూ సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ద్వారకాతిరుమల మండలం ప్రజలందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ , యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్, ద్వారకాతిరుమల గ్రామ పార్టీ అధ్యక్షులు, పాకనాటి శేషుబాబు,ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు ,ద్వారకాతిరుమల మండల వాణిజ్య విభాగం



అధ్యక్షులు, మహంకాళి గంగాధర్ రావు , మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఊర్ల శ్రీను,నాదెళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధవీడులో ఎరువుల వ్యాపారిపై విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు

## స్టాక్ వ్యత్యాసాలు గుర్తింపు 4.31 లక్షల ఎరువుల అమ్మకాలకు నిలుపుదల

**అర్ధవీడు జనవరి 28 (జనసముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలంలోని ఎం. మల్లికార్జునరావు ట్రేడర్స్ వద్ద ఒంగోలు విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో భాగంగా వ్యాపారి వద్ద ఉన్న లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఈపాస్ మెషిన్లను అధికారులు సవివరంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలు మరియు ఈపాస్ మెషిన్‌లో ఉన్న స్టాక్ మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు.

దీనితో అధికారులు రూ. 4,31,108 విలువైన ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు.



ఈ సందర్భంగా సీఐసిహెచ్ రవిబాబు మాట్లాడుతూ, యూరియాను ఎంఆర్‌పీ ధరకే తప్పనిసరిగా విక్రయించాలి అని స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించినట్లు తేలితే సంబంధిత వ్యాపారులపై




కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఏవో కె. శివ నాగ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ డి. రవికుమార్, టీసీఎం సురేష్ బాబు పాల్గొన్నారు.

# నున్న సర్పంచ్ కాటూరి సరళకు క్యాలెండర్లు అందజేత..

## బాపట్ల బ్రదర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన సర్పంచ్ కాటూరి సరళ..





**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

నున్న గ్రామ సర్పంచ్ కాటూరి సరళ కి, గుడివాడ టైమ్స్ మరియు టైమ్స్ పవర్ ఎడిటర్స్ బాపట్ల బ్రదర్స్ నూతన సంవత్సర పత్రికా క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు పత్రికా రంగంలో చేస్తున్న కృషిని సర్పంచ్ అభినందించారు.

నున్న సర్పంచ్ కాటూరి సరళ ని కలిసిన బాపట్ల బ్రదర్స్, తమ పత్రికా క్యాలెండర్లను ఆమెకు స్వయంగా అందజేశారు.

సామాజిక అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, పత్రికా రంగంలో తమదైన ముద్ర వేస్తున్న గుడివాడ టైమ్స్ మరియు టైమ్స్ పవర్ ఎడిటర్స్ బాపట్ల బ్రదర్స్ కు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పత్రికలు సమాజానికి అద్దం పడతాయని, బాపట్ల బ్రదర్స్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో గుడివాడ టైమ్స్ ఎడిటర్ బాపట్ల సుధీర్, టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్ కుమార్, పెన్ షాట్ జిల్లా ఇన్చార్జి రేమల్లి రాజేష్, వార్త లోకం సుబ్రహ్మణ్యం, జనసముద్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఫిబ్రవరి 1న జరుగనున్న యర్రబాలెం శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి వారి 27వ వార్షిక మహోత్సవములు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 28;**

ఫిబ్రవరి 1వ తేదీన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి వారి 27వ వార్షిక మహోత్సవములు ఆలయ ధర్మ కర్తలు కీ.శే. కిలారు లక్ష్మయ్య ధర్మపత్ని వెంకట కోటమ్మ పుణ్య దంపతుల ఆశీస్సులతో ఘనంగా జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. కావున అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు తెలియజేస్తున్నారు. ఈ తిరునాళ్ళ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.




# నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళా



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 28;**

మాచర్ల మండలం లోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 27న జరిగిన మెగాజాబ్ మేళా కు 23 జాతీయ అంతర్జాతీయ సాఫ్ట్వేర్ కంపెనీలు మరియు మాన్యాఫ్కరింగ్ కంపెనీలకు 2500 రిజిస్టర్ చేసుకొన్న 1550 మంది విద్యార్థులు హాజరు అయ్యారు, వీరిలో 520 మంది విద్యార్థులు ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యారు, సెలక్ట్ అయిన వారిలో 268 మందికి తక్షణమే ఆఫర్ లెటర్స్ అందజేయగా, మిగతావారికి కంపెనీలు తదుపరి రౌండ్ పూర్తి చేసి అపాయింట్మెంట్ లెటర్స్ అందజేసేటట్లు చూస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు అందరిని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.నరసింహ రావు వైస్ ప్రిన్సిపాల్, టిపిఓలు, హెచ్ ఓ డిలు మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# గన్నవరంలో ఈ నెల 30 వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధమైంది. ఈ విగ్రహం ఏర్పాటు పనులను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విగ్రహం చుట్టూ జరుగుతున్న సుందరీకరణ పనులు, లైటింగ్ మరియు ఇతర మౌలిక వసతుల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. గన్నవరం నడిబొడ్డున ఎంతో కాలంగా ఉన్న ఈ సెంటర్‌కు గాంధీ విగ్రహం కొత్త శోభను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, ఈ నెల 30వ తేదీన ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నేతలు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# చేప పిల్లల విడుదలలో అధికారుల అవినీతి :- బిజెపి నాయకులు అమృత్



**జనసముద్రం న్యూస్ జనవరి 28: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదలలో మత్స్యశాఖ అధికారులు తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని బిజెపి మండల ఉపాధ్యక్షులు,11వ వార్డు సభ్యులు మరియు మత్స్యశాఖ సభ్యులు మాధమోని అమృత్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు.మంగళవారం డిండి ప్రాజెక్టులో విడుదల చేసిన రొయ్య పిల్లల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రాజెక్టులు,చెరువులలో చేప పిల్లలు విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చేపలవేటను మరియు ముదిరాజ్ కులాన్ని మరింత మెరుగుపరచాలనే ధ్యేయంతో మత్స్యకారుల జీవన విధానాన్ని మెరుగుపరచాలని,డిండి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదలకు సంబంధించి మత్స్యశాఖ అధికారులు తీవ్రంగా అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర బార్డర్ అయిన కోదాడ ప్రాంతానికి రాగానే ఒక్క డీసీఎం లో గల చేప పిల్లలను ఐదు డిసిఎంలలో విభజించి మత్స్యకారుల పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం ఆదేశించిన విధంగా కాకుండా తక్కువ పిల్లలు విడుస్తున్నారని పేర్కొన్నారు.ఇట్టి అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మత్స్యకారుల జీవన విధానాన్ని,చేపలవేటను మరింత మెరుగుపరిచే విధంగా అవినీతికి పాల్పడ్డ వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram